భవిష్యత్‌లో ఇబ్బందులు రాకుండా మాస్టర్ ప్లాన్

మేయర్ సునీల్‌రావు

మాస్టర్ ప్లాన్‌ను పరిశీలిస్తున్న మేయర్

కార్పొరేషన్, నవంబర్ 14 : కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో భవిష్యత్‌లో ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు రాకుండా భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని మాస్టర్ ప్లాన్‌ను సిద్ధం చేస్తున్నామని నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు తెలిపారు. గురువారం నగరపాలక సంస్థ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో మాస్టర్ ప్లాన్‌పై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలోని మాస్టర్ ప్లాన్‌తో అనేక సమస్యలు ఎదుర్కోవడంతో పాటుగా, భవన నిర్మాణాల విషయంలో సమస్యలు వచ్చాయని, దీంతో కొందరు నిర్మాణ అనుమతులు లేకుండానే భవన నిర్మాణాలు చేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. బీఆర్ఎస్ హయాంలోనే మాస్టర్ ప్లాన్ తయారీ కోసం పనులు చేపట్టామని ఇప్పుడు దాదాపుగా తుది దశకువచ్చిందన్నారు. భవిష్యత్‌లో ఎక్కడ నిర్మాణ అనుమతులకు ఇబ్బందులు రాకుండా మాస్టర్ ప్లాన్‌ను రూపొందిస్తున్నామన్నారు. ముఖ్యంగా గృహ, వాణిజ్య అవసరాలను దృష్టిలో పెట్టుకొని అందుకు అనుగుణంగానే ప్రణాళికలను సిద్ధం చేసినట్లు తెలిపారు. వాటిపై ప్రజల నుంచి అభిప్రాయాలు, అభ్యంతరాలను స్వీకరించి తుది నివేదికను ప్రభుత్వానికి పంపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరపాలక టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

చిత్రలేఖన పోటీల్లో హనిశ్రీ ప్రతిభ

జ్ఞాపికను తీసుకున్న విద్యార్థి హనిశ్రీ

రామడుగు, నవంబర్14 : రామడుగు మండలం గోపాల్‌రావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న మిరియాల హనిశ్రీ బాలల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 13న ఏర్పాటు చేసిన చిత్రలేఖనం పోటీల్లో మండలంలో ప్రథమస్థానంలో నిలిచింది. దీనిలో భాగంగా గురువారం కలెక్టరేట్ ఆడిటోరియంలో కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా జ్ఞాపికను అందుకొంది. బాలల దినోత్సవం సందర్భంగా జిల్లాలోని అన్ని జిల్లా ప్రభుత్వ పాఠశాలల్లో 6 నుంచి పదో తరగతి విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వమించగా, నషా ముక్త భారత్ అనే అంశంపై హనిశ్రీ చక్కని చిత్రాన్ని గీసి ప్రథమస్థానంలో నిలిచింది. రామడుగు మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థి మణిదీప్ రెండో స్థానంలో నిలిచాడు. కాగా, చిత్రలేఖనంలో ప్రతిభను చూపిన విద్యార్థులను మండల విద్యాధికారి అంబటి వేణుకుమార్, ప్రధానోపాధ్యాయులు పద్మజ, ఉపాధ్యాయులు, శైలజ అభినందించారు.

జీవన శైలిలో మార్పులతో మధుమేహం దూరం

విద్యానగర్ : వాక్‌లో పాల్గొన్న మేయర్, లయన్స్‌క్లబ్ సభ్యులు

శంకరపట్నం, నవంబర్ 14: తమ దైనందిన జీవన శైలిలో మార్పులతో మధుమేహానికి దూరంగా ఉండవచ్చని పీహెచ్‌సీ వైద్యాధికారి శ్రావణ్ కుమార్ తెలిపారు. గురువారం ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా పీహెచ్‌సీ ఆవరణలో వైద్య సిబ్బంది, రోగులతో ప్రతిజ్ఞ చేయించారు. శారీరక శ్రమ లేకపోవడం, మధ్యపానం, గ్లైసిమిక్ ఇండెక్స్ అధికం కావడం, కార్బోహైడ్రేట్స్ అధికంగా తీసుకోవడం, తదిరత అంశాలు మధుమేహం రావడానికి గల కారణాలని తెలిపారు. నివారణోపాయాలను వివరించారు. అలాగే కార్యక్రమంలో డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ మనోచిత్ర, స్టాప్ నర్స్ రజిత, సూపర్‌వైజర్ సరోజినీ, హెల్త్ అసిస్టెంట్ సరోత్తం రెడ్డి, ఎంఎల్‌హెచ్‌పీ మహేశ్వరి, ఎల్‌టీ సంధ్య, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆల్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో 2కే వాక్

కరీంనగర్‌లోని తెలంగాణచౌక్ వద్ద ప్రపంచ మధుమేహ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆల్ లయన్స్‌క్లబ్ ఆఫ్ కరీంనగర్ ఆధ్వర్యంలో 2కే వాక్‌ను మేయర్ సునీల్‌రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ కేబినేట్ జాయింట్ సెక్రటరీ నడిపల్లి ప్రసాద్‌రావు, సభ్యులు రమేశ్, రవీందర్, కొండా రాంబాబు, సత్యనారాయణరావు పాల్గొన్నారు.

విద్యానగర్, నవంబర్ 14 : ప్రపంచ వ్యాప్తంగా 537 మిలియన్ల వ్యక్తులు మధుమేహంతో బాధపడుతున్నారని కరీంనగర్ ఫిజిషియన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు విజయమోహన్‌రెడ్డి తెలిపారు. గురువారం కరీంనగర్‌లోని ప్రతిమా హోటల్‌లో ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ కరీంనగర్ ఫిజిషియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశంలో దాదాపు 10.1 కోట్ల ప్రజలు మధుమేహ వ్యాధితో బాధపడుతున్నారన్నారు. ఈ సమావేశంలో సీనియర్ ఫిజిషియన్ వైద్యులు రఘురామన్, తిరుపతిరావు, లక్ష్మణ్, వెంకటేశ్వర్లు, చైతన్యరెడ్డి, నవీన్, వెంకట్‌రెడ్డి, సురేశ్, శేష శైలజ, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ శాతావాహన ఆధ్వర్యంలో మధుమేహ నిర్ధారణ పరీక్షలు..

విద్యానగర్, నవంబర్ 14 : ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం కరీంనగర్‌లోని శాతావాహన యూనివర్సిటీ ఎదుట లయన్స్‌క్లబ్ కరీంనగర్ గోల్డెన్ శాతావాహన ఆధ్వర్యంలో ఉచిత మధుమేహ నిర్ధారణ పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమానికి 18, 19 వ డివిజన్ కార్పొరేటర్లు సుధగోని మాధవికృష్ణగౌడ్, ఎదుల్ల రాజశేఖర్ పాల్గొని మాట్లాడారు. ప్రజలకు అవసరమైన సేవలు అందించడంలో క్లబ్ సభ్యులు ముందున్నారన్నారు. క్లబ్ అధ్యక్షులు మానువాడ శంకర్, ఫాస్ట్ ప్రెసిడెంట్ అజయ్‌కుమార్, ఫస్ట్ ప్లైజ్ ప్రెసిడెంట్ పాశం నర్సింహారెడ్డి, సెకండ్ వైస్ ప్రెసిడెంట్ చిలుకూరి రాములు, ప్రవీణ్, మురళి పాల్గొన్నారు.

కరీంనగర్ రూరల్: నవంబర్ 14: ప్రభుత్వ ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో ప్రపంచ మధుమేహ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ వరలక్ష్మి మధుమేహం ఎలా వస్తుంది, దాని యొక్క లక్షణాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సీవోఈ శ్రీనివాస్ రెడ్డి రిసోర్స్ పర్సన్ ఎన్ గీతారాణి, అధ్యాపకులు మనోజ్‌కుమార్, వై నారాయణ, జే అనిత, ఏ రత్నప్రభ, కే మోనిక, సీహెచ్ రవళి, సీహెచ్ రమ్య, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

'ఉపాధి' నిధులు దుర్వినియోగం చేస్తే చర్యలు తప్పవు

మానకొండూర్, నవంబర్ 14 : ఉపాధి హామీ నిధులు దుర్వినియోగం చేసిన వారిపై చర్యలు తప్పవని డీఆర్డీవో శ్రీధర్ హెచ్చరించారు. మానకొండర్ మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో గురువారం నిర్వహించిన ఈజీఎస్ 14వ విడుత సామాజిక తనిఖీ–ప్రజావేదిక కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మండలంలోని 27 గ్రామాల నివేదికలను సమగ్రంగా పరిశీలించారు. పనుల్లో అక్రమాలు, అవకతవకలపై అరాతీశారు. ఆయా గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు అవకతవకలకు పాల్పడినట్లు అధికారులు గుర్తించారు. మండల వ్యాప్తంగా దాదాపు రూ.76 వేల వరకు దుర్వినియోగం అయినట్లు నిర్ధారించి, వారం రోజుల్లోగా రికవరీ చేయాలని అదేశించారు. ఏపీడీ క్రిష్ణ, అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి వెంకటేశ్వర్‌రెడ్డి, క్వాలిటి కంట్రోల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

NOTICE
IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE COURT AT : HUZURABAD
E.P. No. 10 of 2023
In
O. S. No. 48 of 1996
Between:
Kankanala Rami Reddy & another
...Petitioners/D.Hrs.
And
V. Kotilingam (died) per LRs V. Laxmi & others
...Respondents/J.Drs.
To,
R-4: Velagandula Sampath, S/o. late Kotilingam, aged 30 years, Occ: Business,
R-7: Velagandula Basavalingam, S/o. late Kotilingam, aged 21 years, Occ: Business, both are R/o. H.No. 11-33, Indira Marg locality of Huzurabad town Karimnagar District.
WHEREAS the above named petitioners/D.Hrs. have made application to court for execution of Decree in suit No. 48/1996, against you, the notice sent to you through court and registered post are returned as un-served.
Take notice that the above E.P. is stand posted on 03-12-2024 at 10:30 a.m., for your appearance and Counter, if any. You are hereby directed to appear in person or through pleader, on the afore mentioned court, without fail. In case of making your default the E.P. will be heard and determined in your absence.
// By order of the Court //
Sd/- B. PRAKASH REDDY,
Counsel for the Petitioners/D.Hrs.
Karimnagar. Cell: 95027 17373.

JUSTICE KUMARAYYA COLLEGE OF LAW
(Affiliated to Satavahana University, Karimnagar and Approved by BCI)
Laxmipur-Malkapur, Karimnagar Dist.- 505 451.
Contact No: 96523 12575, 96669 03449
ADMISSION NOTIFICATION FOR CATEGORY-B (Management) SEATS
Applications are invited from the eligible candidates for admissions into LL.M.(Alternative Dispute Resolution) & LL.M.(Constitutional Law) courses under Category-B (Management Quota) for the Academic Year 2024-25.
❖ Eligibility and Admission process as per the State Government and Telangana State Council of Higher Education, Hyderabad guidelines.
Date: 15.11.2024
KARIMNAGAR
Sd/-
PRINCIPAL

దైవానికి ప్రతిరూపాలు చిన్నారులు

- కలెక్టర్ పమేలా సత్పతి
- పాఠశాలల్లో ఘనంగా చిల్డ్రన్ డే వేడుకలు

కమాన్‌చౌరస్తా: విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతున్న నరేందర్ రెడ్డి

కరీంనగర్ రూరల్ : పేదలకు బియ్యం అందజేస్తున్న విద్యార్థులు

కలెక్టరేట్, నవంబర్ 14 : చిన్నారులు దైవానికి ప్రతిరూపాలని, వారిని సన్మార్గంలో నడిపిస్తే ఉజ్వల భవిష్యత్‌ను అందిపుచ్చు కుంటారని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆడిటోరియంలో గురువారం బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ.. ఎనభై శాతం పిల్లల భవిష్యత్ ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వారిని సన్మార్గంలో నడిపించాలని ఉద్బోధించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చిన్నారుల కోసం స్వయంగా రాసి, పాడిన పాటను శిక్షణ కలెక్టర్ అజయ్ యాదవ్ ఆవిష్కరించారు. అంతకు ముందు చిన్నారులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శన ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ అనుమాండ్ల శోభారాణి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, సీడబ్ల్యూసీ చైర్ పర్సన్ ధనలక్ష్మి, ఎస్సీ వెల్ఫేర్ ఏడీ నాగార్జున, నెహ్రూ యువ కేంద్ర కో ఆర్డినేటర్ రాంబాబు, డీడబ్ల్యూవో ఎం సరస్వతి, అధికారులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల్లో బాలల దినోత్సవం

కమాన్‌చౌరస్తా, నవంబర్ 14 : జిల్లా కేంద్రంలోని పలు విద్యాసంస్థల్లో బాలల దినోత్సవ వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో, పారమిత విద్యా సంస్థల్లో, భగత్‌నగర్‌లోని అద్వైత ఇంటర్నేషనల్ పాఠశాలలో, కట్టరాంపూర్‌లోని కాకతీయ టెక్నో స్కూల్‌లో, వివేకానంద విద్యానికేతన్‌లో నిర్వహించిన వేడుకలు ఆకట్టుకున్నాయి. వివేకానంద విద్యానికేతన్ విద్యార్థులు బాలల దినోత్సవం కొంతమంది నిరుపేదల ముఖాల్లో సంతోషాన్ని చూడాలని, గ్రామదర్శినిలో భాగంగా చేగుర్తిలో పర్యటించి బియ్యం, నిత్యావసరాలను అందజేశారు. విద్యార్థులను వివేకానంద విద్యానికేతన్ విద్యాసంస్థల చైర్మన్ కొమురయ్య సౌగాని అభినందించారు.

శంకరపట్నం, నవంబర్ 14: మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో స్వీట్లు పంపిణీ చేశారు. విద్యార్థులకు వ్యాస రచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. హెచ్ఎం కంకణాల నీరజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొత్తపల్లి, నవంబర్ 14 : ముకరంపురలోని వాణీనికేతన్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపాల్ లక్ష్మారెడ్డి, బ్యాంక్ మేనేజర్ ఎండీ షకీల్, ఇన్‌చార్జి సందీప్ జైసన్, కోఆర్డినేటర్ సుమశ్రీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే మానేరు విద్యా సంస్థలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. మానేరు విద్యా సంస్థల అధినేత కడారి అనంతరెడ్డి, డైరెక్టర్ సునీతారెడ్డి, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తిమ్మాపూర్, నవంబర్14 : మండల వ్యాప్తంగా అన్ని పాఠశాలలు, గురుకులాల్లో చిల్డ్రెన్స్ డే నిర్వహించారు. వివిధ వేషధారణల్లో చిన్నారులు ముస్తాబై మురిసిపోయారు. వేడుకల్లో ప్రిన్సిపళ్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మానకొండూర్, నవంబర్ 14 : మండల కేంద్రంలోని చాణక్య ఉన్నత పాఠశాలలో కరస్పాండెంట్ ఆడెపు రవీందర్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతి కార్యక్రమాలు ఆలరించారు.

చిగురుమామిడి, నవంబర్ 14 : మండలంలోని కొండాపూర్, గాగిరెడ్డి పల్లె ప్రాథమికోన్నత పాఠశాలలో హెచ్ఎంలు బానోత్ కిషన్ నాయక్, కోలా రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

కరీంనగర్ రూరల్ , నవంబర్ 14 : వివేకానంద విద్యానికేతన్ విద్యార్థులు పేదలకు చేయూతనందించారు. మండలంలోని చేగుర్తి గ్రామంలో పేద వృద్ధులకు బియ్యం, నిత్యావసరాలు అందజేశారు. చేగుర్తి మాజీ ఎంపీటీసీ సరోజనామల్లేశ్ యాదవ్, మాజీ సర్పంచ్ మూల వెంకటేశ్‌గౌడ్, పాఠశాల ఏవో సంపత్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సైదాపూర్, నవంబర్14: మండలకేంద్రంతో పాటు పలు పాఠశాలల్లో నెహ్రూ జయంతిని పురస్కరించుకుని బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. మండలకేంద్రంలోని కేరళ ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో బాలల దినోత్సవం సందర్భంగా ఫ్యాషన్‌డే నిర్వహించగా, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు, ఉపాధ్యాయులు ఉన్నారు.

హుజూరాబాద్ రూరల్, నవంబర్14: బాలల దినోత్సవాన్ని పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ దేశ స్వాతంత్రం కొరకు జీవితాంతం పోరాడి నటువంటి ఒక గొప్ప యోధుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తిరునాహరి రమేశ్, గంగిశెట్టి జగదీశ్వర్, పులుగు లతా రెడ్డి, గౌరిశెట్టి సాంబయ్య, దొంత హరికిషన్, మాతాంగి జ్యోతి, ఆర్ శ్రావణి, సయ్యద్ మునురుద్దీన్, ఇనుగాల సూర్యనారాయణ, రంగయ్య, శ్రీనివాస్, శ్రీకాంత్, ఉమా శంకర్, బషీర్ ఖాన్, పాక అరవిందు, తదితరులు ఉన్నారు.

హుజూరాబాద్ రూరల్, నవంబర్14: మండలంలోని తుమ్మనపల్లి గ్రామ శివారులోని ఏకశిల సీబీఎస్ఈ పాఠశాలలో మాజీ భారత ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ చిదురాల దినేశ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ నరేశ్, స్టాఫ్ ఇన్‌చార్జి శరత్ బాబు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఉన్నారు.

మానకొండూర్ రూరల్, నవంబర్ 14: మండలంలోని లింగాపూర్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో స్వయం పాలనా దినోత్సవం, బాలల దినోత్సవం హెచ్ఎం శ్రీనివాస జియ్యంగార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాధికారి సీహెచ్‌వీఎస్ జనార్దన్ రావు మండల విద్యాధికారి మధుసూదనాచారితో కలిసి పాల్గొన్నారు.

వీణవంక, నవంబర్ 14: మండలంలోని రెడ్డిపల్లి , బొంతపల్లి ప్రభుత్వ పాఠశాలల్లో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతదేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంఈవో శోభారాణిని ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్ఎస్ నంద, రాజగోపాల్ రెడ్డి, విద్యార్థి సంఘ నాయకులు ఇట్టవేన గణేశ్, పోతుల నరేందర్, అఖిల్, మహేశ్, అజయ్, పాల్గొన్నారు.

గంగాధర, నవంబర్ 14 : మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో గురువారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు నెహ్రూ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చొప్పదండి, నవంబర్14: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ జవహర్‌లాల్ నెహ్రూ సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

శంకరపట్నం, నవంబర్ 14: మండల కేంద్రంలో చాచా నెహ్రూ జయంతి వేడుకలు కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏఎంసీ వైస్ చైర్మన్ నాంపెల్లి తిరుపతి, పార్టీ మండల అధ్యక్షుడు బసవయ్య, నాయకులు పాల్గొన్నారు.

వీణవంక, నవంబర్ 14: బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని కొండపాక ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుడు రాజేందర్‌రెడ్డి వారి తండ్రి జ్ఞాపకార్థం విద్యార్థులు ప్రతి రోజూ అల్పాహారం అందజేయాలని నిశ్చయించుకోగా గురువారం ఎంఈవో శోభారాణి చేతుల మీదుగా ప్రారంభించారు. మండలంలోని కొండపాక ప్రభుత్వ పాఠశాలలో ఎఫ్ఎల్‌టీగా పని చేస్తున్న ముదుగంటి రాజేందర్‌రెడ్డి వారి తండ్రి జలపతిరెడ్డి జ్ఞాపకార్థం ప్రతి రోజు విద్యార్థులకు ఉదయం అల్పాహారం అందజేయాలని అనుకున్నారు. బాలల దినోత్సవం సందర్భంగా ఎంఈవో శోభారాణి చేతుల మీదుగా విద్యార్థులకు పాలు, బ్రెడ్ అందజేశారు. ఉపాధ్యాయులు రాదండి సమ్మయ్య, నాగిరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

తిమ్మాపూర్ : ఎస్ఎస్ఆర్ పాఠశాలలో చిన్నారులు

వీణవంక : మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రాజిరెడ్డి

ప్రభుత్వ కళాశాలలో గ్రంథాలయ వారోత్సవాలు

వీణవంక, నవంబర్ 14 : మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 57వ గ్రంథాలయ వారోత్సవాలను గురువారం ప్రిన్సిపాల్ కే రాజిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయ కళాశాలకు గుండెకాయవంటిదని, విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధి చెందడానికి తోడ్పతుందని తెలిపారు. సెల్ ఫోన్లకు దూరంగా ఉంటూ పుస్తక పఠనాన్ని పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల టైబ్రేరియన్ రామ్మోహన్, అధ్యాపకులు భాస్కర్, శోభన్‌బాబు, రవీందర్, కత్తెకశాల, జైపాల్‌రెడ్డి, కల్పన. శైలజ, సుమలత, తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాపూర్,నవంబర్14: మండలంలోని ఎల్ఎండీ కాలనీలోని డైట్ కళాశాలలో జాతీయ గ్రంథాలయ దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రంథాలయ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ముదిగంటి సుధాకర్‌రెడ్డి హాజరై, గ్రంథాలయాలతో కలిగే ప్రయోజనాలపై వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీరాం మొండయ్య, ఉపాధ్యాయులు శంకర్, హబీబ్ ఉర్ రహమాన్ పాల్గొన్నారు.

కరీంనగర్ రూరల్: నవంబర్ 12: తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించగా, డాక్టర్ లలితా శర్మ ప్రారంభించారు. గురువారం కరీంనగర్‌లోని నగునూర్ సాంఘిక మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఎస్సార్ఆర్ డిగ్రీ పీజీ కళాశాల లైబ్రరియన్ కృష్ణారెడ్డి గ్రంథాలయ పితామహుడు ఎస్సాఆర్ రంగనాథన్ చిత్రపటాన్నికి పూలమాల వేశారు. ప్రిన్సిపాల్ టీ మాలతి, వైస్ ప్రిన్సిపాల్ జీ సమత, సీనియర్ అధ్యాపకులు పద్మజా, లైబ్రరియన్ లలితా శర్మ పాల్గొన్నారు.

ఘనంగా సహకార వారోత్సవాలు

జమ్మికుంట, నవంబర్14: పట్టణంలోని ప్రాథమిక సహకార సంఘంలో సహకార వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ పొనగంటి సంపత్ ఆధ్వర్యంలో సహకార జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సహకార సంఘాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, డైరక్టర్లు, రైతులు ఉన్నారు.

ఎస్సారార్‌లో అవగాహన శిబిరం

కమాన్‌చౌరస్తా, నవంబర్ 14 : జిల్లా కేంద్రంలోని రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జిజ్ఞాస అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో కోఆర్డినేటర్ పీ రాజేశ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించగా, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రామకృష్ణ హాజరై మాట్లాడారు. ప్రతి విద్యార్థిలో ఏదో ఒక అంతర్గత నైపుణ్యం దాగి ఉంటుందని, ఆ నైపుణ్యాలను వెలికి తీయాల్సిన బాధ్యత అధ్యాపకులదేనన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ టీ రాజయ్య, పీ నితిన్, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ ఎం శ్రీనివాస్ రెడ్డి, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ హర్ జ్యోత్ కౌర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

స్నేహితుడు పుస్తకావిష్కరణ

కమాన్‌చౌరస్తా, నవంబర్ 14 : పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న తెలంగాణ బీసీ వెల్ఫేర్ స్కూల్స్ సంయుక్త కార్యదర్శి జీవీ శ్యాంప్రసాద్ లాల్ పుట్టిన రోజు సందర్భంగా స్నేహితులు, సాహితీ మిత్రులు, కళాకారులు ప్రత్యేక పుస్తకాన్ని రూపొందించి, గురువారం ఆయన జన్మదినం సందర్భంగా ఆవిష్కరించారు. ఎస్సీ ఫ్రెండ్స్, బడి సోపతులు, డిగ్రీ ఫ్రెండ్స్ అంతా కలిసి స్నేహితుడు (శ్యామ్.. నిరంతర స్నేహ వసంతం) పేరుతో ఒక సంకలనాన్ని వెలువరించి ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా శ్యామ్ ప్రసాద్‌లాల్ మాట్లాడుతూ తనపై ఇంతమంది తమ అభిమానాన్ని అక్షరబద్ధం చేయడం చాలా సంతోషాన్నిచ్చిందన్నారు. ఈ పుస్తకానికి నంది శ్రీనివాస్ సంపాదకత్వం వహించగా, వివిధ రంగాల్లో ఉన్న మిత్రులు సన్నిహితులు మొత్తం 77 మంది కవితలు, వ్యాసాలు, లేఖల రూపంలో తమ అభిమానాన్ని చాటుకున్నారు. అన్నవరం దేవేందర్, గోనె శ్రీనివాస్, వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, కామారపు అశోక్ కుమార్, జోగినపల్లి శరత్ చంద్ర, బలగం సినీ నటులు మటన్ సత్తన్న, బోధన్ చక్రవర్తి పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ..

హౌసింగ్ బోర్డ్ కాలనీలోని వీరబ్రహ్మేంద్ర అనాథ వృద్ధుల ఆశ్రమంలో వాగ్దేవీ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమానికి శ్యాంప్రసాద్‌లాల్ ముఖ్య అతిథిగా హాజరై, కేక్‌కట్ చేశారు. అనంతరం నిత్యావసర సరుకులను అందజేశారు. క్లబ్ అధ్యక్షురాలు ఉమాదేవి పాల్గొన్నారు.

అమరుల ఆశయాలకు కృషి చేయాలి

చిగురుమామిడి, నవంబర్ 14: అమరుల ఆశయాల కోసం కామ్రేడ్లు నిరంతరం కృషి చేయాలని సీపీఐ జాతీయ నేత చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని రేకొండలో సీపీఐ సీనియర్ నాయకుడు దుడ్డేల వెంకటయ్య మొదటి వర్ధంతి పురస్కరించుకొని ఏర్పాటు చేసిన వెంకటయ్య స్తూపాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీ